


2 లో

## పొదిలి మండలం పై వైసీపీ భారీ ఆశలు

### - మాదే మెజార్టీ అంటున్న టీడీపీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 25 శనివారం సంపుటి : 28 సంచిక : 128

# అధికార పార్టీ ని కలవరపెడుతున్న పోస్టల్ బ్యాలెట్లు




### - రికార్డు స్థాయిలో పోలవ్వడమే కారణం

(అగ్ని ప్రతినిధి, అమరావతి)

ఆంధ్రప్రదేశ్ లో రికార్డు స్థాయిలో పోస్టల్ బ్యాలెట్లు నమోదవడంతో అధికార పార్టీలో కలవరం ప్రారంభం అయింది.గతంలో కంటే ఎక్కువగా నమోదు అయ్యాయని.. ఇది దేశంలో రికార్డు అని చెబుతున్న రాజకీయ పక్షాలు. అన్ని జిల్లాల నుంచి వచ్చిన తాజా లెక్కలు ప్రకారం 5 లక్షల 39 వేల 189 ఓట్లు పోలయ్యాయి.ఆయా జిల్లాల్లో ఎన్ని  టేబుల్స్ వేసి లెక్కించాలనే అంశంపై కూడా నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 38,865 పోస్టల్ బ్యాలెట్లు,ఆతర్వాత స్థానంలో నంద్యాలజిల్లాలో 25,283 పోస్టల్ బ్యాలెట్లు పోలయ్యాయి. మూడో స్థానంలో కడప జిల్లాలో 24,918 పోస్టల్ బ్యాలెట్లు, రాష్ట్రంలో అత్యల్పంగా నరసాపురంలో 15,320 పోస్టల్ బ్యాలెట్లు పోలయ్యాయి.ఇప్పటికే పోలైన పోస్టల్ బ్యాలెట్ల వివరాలు రావడంతో ఆయా జిల్లాల్లో ఎన్ని టేబుల్స్ ఏర్పాటు చేయాలన్న దానిపై అధికారులు చర్చించారు.ఒక్కో టేబుల్?లో ఎన్ని లెక్కించాలనే అంశంపై రిటర్నింగ్ అధికారులకు కేంద్ర ఎన్నికల కమిషన్ సమాచారం పంపింది. పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సీల్, సంతకం లేని వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని టీడీపీ నాయకులు ఈసీని కోరినట్లు సమాచారం.

## ఒంగోలు దామచర్ల దేనా?

### - పట్టణ ఓటర్లపై ఆశలు



అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాలపై ఇప్పుడు ఎక్కడ చూసినా హాట్ టాపిక్ గా చర్చ సాగుతుంది.నిన్న మొన్నటి వరకు టిడిపి ఊపు అందుకుంది,గెలుపు పక్క అన్నారు. ఎన్నికలకు ముందు రెండు రోజుల నుండి ఎన్నికల అయ్యేవరకు బాలినేని వ్యూహం ఫలించింది,పోల్ మేనేజ్మెంట్, మనీ మేనేజ్మెంట్  ఆయనకు ఫ్యావర్ గా ఉంది, ఆయనే గెలుస్తాడంటూ ముగింపు ఇచ్చారు.ఆ తర్వాత లెక్కలు,బొక్కలు చూసుకోవడం ప్రారంభించారు. అంతా అయ్యాక తాజాగా ఒంగోలు దామచర్లదే అంటూ  పలుచోట్ల కీలకమైన నాయకులు వ్యాఖ్యలు చేస్తుండడం గమనించాల్సిన విషయం.ఒంగోలు పట్టణము, ఒంగోలు రూరల్ ,కొత్తపట్నం మండల ఓటర్ల తీర్పు ఎలా ఉంది? 2 లో

## ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత కీలకం

### - కలెక్టర్ దినేష్ కుమార్





అగ్ని న్యూస్,ఒంగోలు: ఎన్నికల ప్రక్రియలో  ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ ఎస్ దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. సార్వత్రిక  ఎన్నికల సందర్భంగా శుక్రవారం ఒంగోలు  కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో  ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు, అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులకు  నిర్వహించిన  శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తం ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా చిన్న పొరపాటుకు కూడా తావివ్వకుండా, ప్రతి ఒక్కరూ ఎంతో 2 లో

## పొదిలి మండలం పై వైసీపీ భారీ ఆశలు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గం లోని పొదిలి పట్టణం ,మండలం ఓట్ల పోలింగ్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ఆశలు పెట్టుకుంది. గత 2019 ఎన్నికల్లో మాదిరిగా ఈసారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ వస్తుందని ధీమాతో పార్టీ నాయకులు ఉన్నారు. గతంలో కన్నా వెయ్యి, 500 మెజార్టీ తగ్గిన 6 వేల ఓట్ల మెజార్టీ వస్తుందని, పార్టీ వర్గాలు లెక్కలు కడుతుండగా, టిడిపి నాయకులు మాత్రం తమకే 2000 ఓట్ల మెజార్టీ వస్తుందంటూ అంచనాలలో ఉన్నారు. ఇక రాజకీయ విశ్లేషకులు, సీనియర్ రాజకీయ వేత్తలు మాత్రం మూడు వేల పైచిలుకు ఓట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడతాయని పొదిలి మండలము పట్టణం వెరసి 3000 మెజార్టీతో వైసీపీ లీడింగ్ లో ఉంటుందని నమ్మకంతో ఉన్నారు. పొదిలి పట్టణంలో వైశ్యులతో పాటు ముస్లింలు, రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు, ఎస్సీలు వైసీపీకి వెన్నుదన్నుగాఉన్నట్లుగా ఒక వర్గం ప్రచారం చేస్తున్నారు. వైశ్యులు పూర్తిగా వైసిపికి మద్దతు ఇవ్వలేదని టిడిపి వైపు కూడా మొగ్గు చూపారని మరో వర్గం వాదిస్తుంది. మొత్తం మీద గతంలో మాదిరి కాకపోయినా మూడు వేలకు ఏమాత్రం మెజార్టీ తగ్గదనేది ఫైనల్ అంచనాగా పార్టీలోని కొందరు వైకాపా నాయకులు పేర్కొంటున్నారు.టీడీపీ నాయకులు మాత్రం మెజార్టీ మాదే అని ధీమాగా ఉన్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత కీలకం

మొదటి పేజీ తరువాయి

అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన విధులను పూర్తిచేయాలని ఆదేశించారు. దీనికోసం ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అందరూ సమగ్ర అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని,అందువల్ల సిబ్బంది అంతాఉదయం 5 గంటలకే తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు చేరుకొని, అంతా సిద్ధం చేసుకోవాలని సూచించారు. లెక్కింపు కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదనిస్పష్టం చేశారు. ఇవిఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో పాటు సర్వీసు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై పూర్తి అవగాహన చేసుకొని తదనుగుణంగా సన్నద్ధం కావాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్లు అధిక సంఖ్యలో పోలైనందున, లెక్కింపు పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓట్ల లెక్కింపు గదిలో సిసి టివి ఉంటుందని, ఇవిఎంలు తీసుకువచ్చిన దగ్గరనుంచి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు వీడియో రికార్డింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించబడునని తెలిపారు.ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే సిబ్బందికి, ఏజెంట్స్ కు గుర్తింపు కార్డులను జారీచేయడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తొలివిడత లెక్కింపు, మలివిడత లెక్కింపు ప్రక్రియలను వివరించారు. సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారాకేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25, 27 వ తేదీల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. తొలుత ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వివిధ దశల్లో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన, డిఆర్ఓ శ్రీలత, ఒంగోలు, దర్శి, కనిగిరి, వై పాలెం, కొండపి, గిద్దలూరు అసెంబ్లీ నియోజక వర్గాల అర్.ఓ లు, ఏఆర్ఓ లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు దామచర్ల దేనా?

మొదటి పేజీ తరువాయి

ఒంగోలు పట్టణంలో దామచర్లకు సాలీడుగా ఓటు బ్యాంక్ సెట్ అయిందా అనే అనుమానాలు ఇప్పుడు ఎక్కడ చూసినా వినిపిస్తున్నాయి. బాలినేని శ్రీనివాస్ రెడ్డి కొత్తపట్నం మండలం మీద భారీగా ఆశలు పెట్టుకోగా, ఒంగోలు పట్టణం మీద దామచర్ల పట్టు సాధించాడు అనేది ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్న అంశం. ఇక ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రభావంతో ఒంగోలు టౌన్ తో పాటు ఒంగోలు రూరల్ మండలంలో కూడా టిడిపికి బాగానే ఓటింగ్ జరిగిందని జనం భావిస్తున్నారు. ఈ మొత్తం ఎపిసోడ్లో పోల్ మేనేజ్మెంట్, మనీ మేనేజ్మెంట్ బాల్నేనికి కాస్త ఫ్యావర్ గా ఉన్నప్పటికీ, ప్రజలు మాత్రం దామచర్ల వైపు మొగ్గు చూపారని పలువురు రాజకీయ విశ్లేషకులు లెక్కలు కడుతున్నారు.మరి విజయం ఎవరి తలుపు తడుతుందో వచ్చే నెల నాల్గవ తేదీ వరకు వేచి చూడాల్సిందే.



## విద్యుద్ఘాతానికి గురై ఏడు గేదెల మృతి

### - రూ. 5 లక్షల నష్టం

అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండలంలోని నాయుడుపేట పొలాల్లో మేతకు వెళ్లిన ఏడు గేదెలు తెగిపడిన విద్యుత్ కండక్టర్ తీగ తగిలి షాక్ కు గురై శుక్రవారం మృత్యు వాత పడ్డాయి. గొట్లగట్టుకు చెందిన మోరబోయిన మాలకొండయ్య, కోమటికుంట వీరనారాయణ, బత్తుల శ్రీనివాసులు,ఆంజనేయులు, బత్తుల చినమాల కొండయ్యలకు చెందిన గేదెలు మృతి చెందాయి. వీటి విలువ ఐదు లక్షల రూపాయలకు పైగా ఉంటుందని బాధితులు వాపోయారు. తమకు ప్రభుత్వం నుంచి విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం అందించాలని అభ్యర్థిస్తున్నారు. విద్యుత్తు ఏఈ రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. నష్ట పరిహారం కోసం ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

## సీఐ దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్



అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని ఆకవీడు గ్రామంలో శుక్రవారం గిద్దలూరు రూరల్ సీఐ దాసరి ప్రసాద్, రాచర్ల ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని సీఐ దాసరి ప్రసాద్ తెలిపారు.సమస్యాత్మకమైన ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తగా 2024 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కార్డాన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ దాసరి ప్రసాద్ తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్ లో కొమరోలు ఎస్ఐ మధుసూదన్ రావు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

అగ్ని న్యూస్, కంభం: ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు కంభం ఎస్సై పులి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా కంభం మండలంలోని వాసవి జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పెద్ద నాగులవరం గ్రామం లో కార్డన్ సెర్చ్

### - సరైన డాక్యుమెంట్లు లేని 5 బైక్ ల స్వాధీనం



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని పెద్ద నాగులవరం గ్రామం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.సరైన డాక్యుమెంట్లు లేని 5 బైక్ లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు, గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు





అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలం లోని దిగువ మెట్ట నల్లమల అటవీ ప్రాంతంలోలారీ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో లారీ డ్రైవర్ బేతంచర్ల మండలం హెచ్ కొట్టాల గ్రామానికి చెందిన ఎండూరి మద్దిలేటి తో పాటు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న అద్దంకి కి చెందిన తమ్మిశెట్టి అనిల్ కుమార్, ఉప్పుతల రామకృష్ణ లతో కలిపి ముగ్గురు గాయాలపాలయ్యారు. గాయపడ్డ వారిని గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించారుమెరుగైన వైద్యం కోసం ఇద్దరినీ ఒంగోలుకు తరలించారు. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య తెలిపారు.

## ఈదురు గాలులతో ఎగిరి పడిన ఇంటి పై కప్పు - ఒకరికి గాయాలు



అగ్ని న్యూస్,కొమరోలు: మండలం లోని మొట్టుపల్లె గ్రామం లో శుక్రవారం ఈదురు గాలులతో భయానక వాతావరణం నెలకొంది. ఈదురు గాలులతో ఇంటి పైకప్పు గా ఉన్న రేకులు ఎగిరి పడ్డాయి.రమణయ్య, నాగం నాగార్జున నివాసముంటున్న నివాస గృహాల పై రేకుల కప్పు ఎగిరి పోవడంతో ఇంటి లోని సామాగ్రి పాక్షికంగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.చెట్టు కొమ్మలు విరిగి పడి పీరయ్య అనే వ్యక్తికి కాలు విరిగిందని గ్రామస్తులు తెలిపారు.

## నికరంపల్లి లో ఈదురు గాలుల బీభత్సం

### - లక్షా యాభై వేల ఆస్తి నష్టం



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని నికరంపల్లి గ్రామం లో శుక్రవారం సాయంత్రం వీసిన ఈదురు గాలికి ఓ ఇంటి మీద రేకులు ఎగిరి పడ్డాయి. దీనితో సుమారు ఒక లక్ష 50 రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది అని బాధితులుతెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## కౌంటింగ్ రోజు పిన్నెల్లి మాచర్ల వెళ్లకూడదు



### - స్పష్టం చేసిన ఏపీ హైకోర్టు

అగ్ని న్యూస్,అమరావతి:మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కు సంబంధించిన ఉత్తర్వులను ఏపీ హైకోర్టు శుక్రవారం జారీ చేసింది. ఓట్ల లెక్కింపు రోజున వైకాపా అభ్యర్థి మాచర్లకు వెళ్లొద్దని ఆదేశించిందినరసరావుపేట కౌంటింగ్ కేంద్రానికి వెళ్లొచ్చని పేర్కొంది.ఈవీఎం ధ్వంసం కేసులో నిందితుడిగా ఉన్న పిన్నెల్లిపై జూన్ 6 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గురువారం చెప్పిన హైకోర్టు అందుకు సంబంధించిన వివరాల కాపీని తాజాగా వెలువరించింది.




## ఏపీకి 'రెమాల్' తుఫాను హెచ్చరిక

అగ్ని న్యూస్,విశాఖపట్నం: నైరుతి పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. శుక్రవారం నాటికి వాయుగుండంగా.. ఆ తర్వాత ఈశాన్యంగా పయనించి శనివారం ఉదయానికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారనుంది. దీనికి 'రెమాల్' అని పేరు పెట్టారు. ఈ తుఫాను మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఏపీలో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)